పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జీహెచ్ఎంసీ కమిషనర్

సిటీబ్యూరో, మే 13, (నమస్తే తెలంగాణ) : జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ తెలిపారు. సోమవారం హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఆయా రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని, అక్కడక్కడ కొన్ని పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ సమయంలో కొన్ని సమస్యలు తలెత్తాయని, వెంటనే వాటిని సంబంధిత ఇంజినీర్స్‌తో సరిచేసినట్లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం మొఘల్ పుర హరిబౌలి పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. అంతకు ముందు మాదాపూర్‌లోని వేంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ కాలేజీలోని పోలింగ్ కేంద్రంలో రొనాల్డ్ రాస్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో (జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో) ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా మానిటరింగ్ చేశారు. తన దృష్టికి వచ్చే అంశాలపై అధికారులను అప్రమత్తం చేశారు. ఓటరు హెల్ప్ లైన్ ఫిర్యాదు కేంద్రాన్ని, ఎంసీసీ కేంద్రంలో సిబ్బంది పని తీరును పరిశీలించారు. ఫిర్యాదులు వచ్చాయా అంటూ ఆరా తీశారు. ఆయా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సాఫీగా జరిగిందని తెలిపారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలతో పాటు పోలింగ్ సిబ్బంది ఆ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ వద్దకు పూర్తి బందోబస్తుతో సెక్టర్ ఆఫీసర్‌తో కలిసి సిబ్బంది క్షేమంగా చేరుకున్నారు.. అక్కడ పోలైన ఓట్ల పూర్తి సమాచారంతో సెక్టార్ వారీగా ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద తీసుకొని ఎన్నికల నియమావళి ప్రకారంగా నివేదిక అందజేశారు.

పోలింగ్ కేంద్రం వద్ద జీహెచ్ఎంసీ కమిషనర్, ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్

లేబర్ ఆఫీస్ వద్ద..

మల్కాజిగిరిలో..

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328144

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 26/5 చార్‌ధాం, 11/6 నేపాల్ ముక్తినాథ్, 7/7 నవాదేవి అమరనాథ్, 10/7 వైష్ణవి అమరనాథ్ @ 9908844377. NT-311998

PLOT FOR SALE

★కే॥ 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666. NT-320393

LAND FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328341

★సాగర్ హైవే ఫేసింగ్ వెంచర్‌కు అనుకూలమైన జోన్‌లో 2 ఎకరాలు మరియు 4 ఎకరాలు & 11.5 ఎకరాలు కలవు. సంప్ర: 9701253555. NT-339504

HOUSE FOR SALE

★New Maruthi Nagar, Dr. A.S. Rao Nagar, ECIL, House for Sale in 323 sq. yds, East Face, 25' Feet Road, @ 2 Cr. Ph: 9959151595. NT-328136

WANTED

jobs Apply Now!

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-016

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339501

WANTED

★Required Qualified & Experienced Lady Teachers for SAV HIGH SCHOOL (EM) Anantha Saraswathi Nagar East Anand Bagh. Contact: 9985645292, 9701264412. NT-327615

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253. NT-3277-All

JOBS

★Wanted Female Staff Fresher/ Experience - Accountant, Graphic Designer, Office Assistant, - Good Salary - Flexible Timing work in Narayanguda. Ph: 9246509038. NT-327622

BUSINESS OFFER

★ఫ్రాంచైసీ తీసుకోండి లేదా ఒకసారి పెట్టుబడి పెట్టి ప్రతిరోజు లాభాలు పొందవచ్చు అగ్రిమెంట్ కలదు ఆఫీస్ అడ్రస్ నాగోల్ ఎక్స్ రోడ్: 9381721590. NT-339503

CHANGE OF NAME

★I, BODDURI RAVALI, W/o. Bodhuri Durga Prasad, R/o. H.No. 5-362/3, Suryanagar, Old Alwal, Hyderabad-500 010 have Changed My Name to OSOLLA RAVALI for all purposes. NT-10973

★I, KRISHNA KUMAR BIRESHETTY, R/o. 3-206/1, Plot-43, Nandi Hills, RN Reddy Nagar, Meerpet, Rangareddy-500 097. Changed My Name as KRISHNA BIRESHETTY, S/o. Rama Chander Rao Bireshetty. NT-327624

★I, PALLAVI POLINATI, R/o. H.No. 1-1-421/6/A, New Bakaram, Gandhi Nagar, Hyderabad-500 080. Changed My Name as PALLAVI NAIDU MALCHETTY, W/o. Roshan Naidu Malchetty. NT-327624

LOST

★I, VATSAVAI SAKET VARMA, S/o. V.V.S.M. Srinivasa Raju, R/o. B-404, Vertex Prime Appartment, High Tension Lane, Nizampet, Hyd. I have Lost My Original Passport No: N3042477 at JNTU Junction, Hyderabad. If anyone found pls. Call: 9989748156. NT-327825

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/- (5% GST అదనం)

మీ ప్రకటనను "నమస్తే తెలంగాణ" దినపత్రికలో ప్రకటించడానికి సంప్రదించండి... Cell: 9848077857

హయత్‌నగర్, పెద్దంబర్‌పేట్ : 9182777202 | ఆర్టీసీ క్రాస్‌రోడ్, మిర్యాలగూడ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | బి.ఎన్.రెడ్డి నగర్, ఎంజోకోనగర్ : 9182777204
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్‌లో...

ట్రై పోలీస్ కమిషనరేట్లలో.. ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

సమరం ముగిసింది.. ఫలితం మిగిలే ఉంది

పటిష్ట చర్యలతో పకడ్బందీగా బందోబస్తు
ఓల్డ్‌సిటీలో ఒకటి రెండు చెదురు మదురు ఘటనలు

సిటీబ్యూరో, మే 13 (నమస్తే తెలంగాణ) : ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు శ్రీనివాస్‌రెడ్డి, అవినాష్ మహంతి, తరుణ్‌జోషిలు ఎప్పటికప్పుడు ఎన్నికల సరళిని పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి పోలింగ్ బూత్‌ల వద్ద పరిస్థితిని సమీక్షించారు. హైదరాబాద్, సికింద్రాబాద్, కంటోన్మెంట్(అసెంబ్లీ ఉప ఎన్నిక), మల్కాజిగిరి, చేవెళ్ల, భువనగిరిలతో పాటు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, మెదక్ పార్లమెంట్ స్థానాలు కొన్ని పోలింగ్ బూత్‌లు ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలోకి వస్తాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని ఎన్నికల అధికారులను సమన్వయం చేసుకుంటూ ఉదయం నుంచి క్షేత్ర స్థాయిలో శాంతి భద్రతల పరిస్థితులు ఏమిటనే విషయంపై నిరంతర పర్యవేక్షణ చేశారు. చిలకలగూడలోని పోలింగ్ బూత్‌లో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వరం, ఎల్బీనగర్, మల్కాజిగిరి, భువనగిరి జోన్ల పరిధిలో పలు పోలింగ్ కేంద్రాలను రాచకొండ సీపీ తరుణ్‌జోషి, సైబరాబాద్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను అవినాష్ మహంతి సందర్శించారు.

మల్కాజిగిరిలో ఓ వృద్ధుడిని వీల్‌ఛైర్ ద్వారా ఓటు వేసేందుకు తీసుకువస్తున్న జీహెచ్ఎంసీ, పోలీస్ సిబ్బంది

పోలింగ్ బూత్‌ల వద్ద పటిష్ట భద్రత

పోలింగ్ బూత్‌ల వద్ద నిషేధాజ్ఞలు విధిస్తూ పక్కాగా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్ల దూరం నుంచి 144 సెక్షన్ అమలులో ఉన్నాయి. అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు సాఫీగా పోలింగ్ జరిగింది. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద కేంద్ర బలగాలను మోహరించి పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. ఇలా ఓల్డ్‌సిటీలో ఒకటి రెండు చెదురు మదురు ఘటనలు మినహా అంతా ప్రశాంతంగా నిర్వహించారు.

పక్కా ప్లాన్‌తో ప్రశాంతం

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రై పోలీస్ కమిషనర్లు సిబ్బందికి పలుమార్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 25వేల మందితో బందోబస్తును ఏర్పాటు చేశారు. కేంద్ర బలగాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. ఎన్నికల వేళ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలనే లక్ష్యంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి పోలీస్ కమిషనర్లు సిబ్బందిని ఎన్నికల విధులకు సిద్ధం చేశారు. ఒక పక్క రంజాన్, శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి వేడుకలు ఈ మధ్యకాలంలోనే వచ్చినా ఆయా పండుగలను ప్రశాంతంగా నిర్వహించడంతో పాటు ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పూర్తి పట్టణ ప్రాంతం కావడం, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి కొన్ని గ్రామీణ ప్రాంతాలు కూడా వస్తుండడంతో అందుకు తగ్గట్టుగా బందోబస్తు ఏర్పాట్లను ఆయా కమిషనరేట్ పోలీసులు ఏర్పాటు చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని వాటిని ఆయా పోలీస్ కమిషనర్లు అమలు చేసి సక్సెస్ సాధించారు.

హైదరాబాద్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షిస్తున్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షిస్తున్న హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి.

పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లతో మాట్లాడుతున్న సీపీ తరుణ్‌జోషి

స్టడీ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటువేసిన మహిళలు

మల్లేపల్లిలో ఓటువేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు

కూకట్‌పల్లిలో పోలింగ్ కేంద్ర వద్ద బారులు తీరిన ఓటర్లు

భోలక్‌పూర్ పోలింగ్ కేంద్రం వద్ద సెంట్రల్ బలగాలు

మారేడ్‌పల్లిలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటువేసిన వృద్ధురాలు

ఏబీ కాలేజీ వద్ద ఓటువేసేందుకు బారులు తీరిన ఓటర్లు

సబ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులతో సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

ఎన్నికల వేళ .. అంతరాయం లేకుండా..!

ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు

సిటీబ్యూరో, మే 13 (నమస్తే తెలంగాణ) : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ప్రత్యేకంగా ఆదేశించారు. దీంతో ఆదివారం నుంచే పోలింగ్ బూత్‌లలో సిబ్బంది ప్రత్యేక బృందాలుగా విధులు నిర్వహించారు. అంతకుముందు ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన డీఆర్‌సీ సెంటర్ల వద్ద ప్రత్యేకంగా అధికారులను నియమించి పర్యవేక్షణ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 9 సర్కిళ్లలోని ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి విద్యుత్ సరఫరా వ్యవస్థను పర్యవేక్షించారు.

ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ కేంద్రాల్లో తనిఖీ

నిరంతర విద్యుత్ సరఫరా వ్యవస్థలో కీలకమైన ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ కేంద్రాలను సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ప్రత్యేకంగా తనిఖీ చేశారు. జింఖానా సబ్ స్టేషన్, మేడ్చల్ పరిధిలోని సుభాష్‌నగర్ సబ్ స్టేషన్‌ల పరిధిలోని సెక్షన్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఫ్యూజ్ ఆఫ్ కాల్ సిబ్బందిని కలిసి వారికి పలు సూచనలు చేశారు. సిబ్బందిని ఉత్సాహపరుస్తూ విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. వేసవి సీజన్ విద్యుత్ శాఖకు ఎంతో కీలకమని, కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఉన్న అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండి విద్యుత్ సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాలని సీఎండీ ఉద్యోగులను ఆదేశించారు.

పోలింగ్ అధికారిపై ఫిర్యాదు

తాసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

మేడ్చల్, మే 13 : కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన ఎన్నికల నిర్వహణ అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నేతలు తాసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 75వ పోలింగ్ బూత్‌లో అసిస్టెంట్ పోలింగ్ అధికారిగా విధులు నిర్వహించిన కృషిన్ బేగం ఓటర్లను ప్రభావితం చేసేలా కాంగ్రెస్ పార్టీ గుర్తు చూపిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తాసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన వారిలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, పాతూరి సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఏజెంట్‌పై కేసు నమోదు

శంషాబాద్ రూరల్, మే 13 : ఎన్నికల నియమావళిని ఉల్లంగించిన ఏజెంట్‌పై కేసు నమోదు చేసిన్నట్లు శంషాబాద్ రూరల్ సీఐ నరేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శంషాబాద్ మండలం తొండుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 460 పోలింగ్ స్టేషన్‌లో బీజేపీ అభ్యర్థి ఏజెంట్‌గా ఉన్న బీజేవైఎం జిల్లా నాయకుడు బూత్కు శ్రీనివాస్‌యాదవ్ ఎన్నికల నియమావళిని ఉల్లంగించి మాక్ పోలింగ్ చేస్తున్న సమయంలో ఈవీఎం మిషన్‌ను తన సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి ఆదే తన వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకున్నట్లు తెలిపారు. దీంతో పోలింగ్ అధికారి జి.వనజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన్నట్లు తెలిపారు.

సరూర్‌నగర్ ఎస్సై దురుసు ప్రవర్తన

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

ఆర్కేపురం, మే 13 : ఓటు వేయడానికి తన కుటుంబంతో సహా వచ్చిన వ్యక్తిపై దురుసు ప్రవర్తన చేసి తన సెల్ ఫోన్, కారు తాళాలు లాక్కున్నాడని బాధితుడు సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశాడు. సరూర్‌నగర్ వీఎం హోం పాఠశాలలో ఓటు వేయడానికి రామకృష్ణ చౌదరి అనే వ్యక్తి కుటుంబంతో కలిసి ఓటు వేయడానికి పాఠశాలకు చేరుకున్నాడు. అతడితోపాటు భార్య, అత్త, మామ కూడా ఆ కారులో ఉన్నారు. వారి మామ వయస్సు 83, అత్త వయస్సు 97 సంవత్సరాలు ఉన్నాయని గేటు ముందు ఉన్న సిబ్బందిని రిక్వెస్ట్ చేసుకుని లోపలికి వెళ్లాడు. అక్కడ విధుల్లో ఉన్న ఎస్.ఐ.లక్ష్మయ్య, కానిస్టేబుల్ కారులోపటికి తీసుకురావద్దు అంటే ఎందుకు తీసుకువచ్చావని దరుసుగా ప్రవర్తించి కారు తాళాలు, సెల్ ఫోన్ లాక్కున్నారని రామకృష్ణ చౌదరి తెలిపారు. ఇదే విషయమై సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ముమ్మరంగా తనిఖీలు

రూ.23.87 కోట్ల నగదు స్వాధీనం

సిటీబ్యూరో, మే 13, (నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇప్పటి వరకు రూ.23.87 కోట్ల నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్ తెలిపారు. రూ.26.06కోట్ల విలువ గల ఇతర వస్తువులు, 28,150.805 లీటర్ల అక్రమ మద్యం పట్టుకున్నట్లు చెప్పారు. 383మందిపై కేసులు నమోదు చేసి వారిని అరెస్ట్ చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 755 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించారని, 499 మందిపై ఎఫ్ ఐఆర్ నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.2.70 లక్షల నగదు, రూ.2.98 లక్షల విలువ జేసే వస్తువులను పట్టుకొని సీజ్ చేసినట్లు చెప్పారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

సుల్తాన్‌బజార్, మే 13 : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. కోఠి జైన్ మందిరం మెట్లపై ఓ గుర్తు తెలియని వ్యక్తి(48) మృతదేహం పడిఉన్నదని స్థానికులు సమాచారం అందించారు. సుల్తాన్‌బజార్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. బిక్షాటన చేస్తూ జీవనం సాగించే వ్యక్తిగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.